స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 113 | గురువారం, సెప్టెంబర్ 10, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 113 | THURSDAY, SEPTEMBER 10, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## సభను అడ్డుకోవడమే బీజేపీ, బీఆర్ఎస్ లక్ష్యం

- స్పీకర్‌ను అవమానించడం సభ్య సమాజం తలదించుకునే విషయం
- ప్రజా సమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- అభివృద్ధి బిల్లులకు సహకరించాలి: కోమటిరెడ్డి

2

### బీఆర్ఎస్ దళిత వ్యతిరేక వైఖరిపై

# గవర్నర్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు

- స్పీకర్‌ను అవమానించడం నుంచి దళితుల నడిచిన రహదారుల 'శుద్ధి' వరకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ దళిత, మహిళా వ్యతిరేక వైఖరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ, శాసనమండలి సభ్యులు గవర్నర్ శివ ప్రతాప్ మిగతా 2లో..



## 22 మంది ఎమ్మెల్యేల సస్పెన్షన్

- సభను అడ్డుకుంటున్నందుకు మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు
- సస్పెన్షన్ వేటు వేస్తూ ప్రకటించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- కేటీఆర్, హరీశ్‌రావుతో సహా 22 మందిపై యాక్షన్

2 లో..

### ఎర్రవల్లి ఫామ్ హౌజ్ నుంచే

# కుట్ర జరిగింది

- ఫామ్‌హౌస్‌లో భేటీ మొదలుకుని 3 రోజుల వరుస ఘటనలపై విచారణ జరిపిస్తాం
- అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కులవివక్ష, అణచివేత చర్యలను ఈ ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరిక
- కుట్రధారులు, పాత్రధారులకు కఠిన శిక్ష తప్పదు
- విచారణ అధికారిగా విజయ్‌కుమార్‌ను నియమిస్తున్నట్టు సిఎం ప్రటన



హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య): ఉగ్రవాదులకు, స్పీకర్‌ను తిట్టిన వారికి తేడా లేదన్న సీఎం రేవంత్ రెడ్డి కులవివక్ష, అణచివేత చర్యలను తమ ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లోనే కుట్ర జరిగిందని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లో భేటీ మొదలుకుని వరుస ఘటనలపై విచారణ జరిపిస్తామని, అంటరానితనం ప్రదర్శించిన వారిపై విచారణకు ఆదేశిస్తున్నామని, కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని కోర్టు ముందు దోషులుగా నిలబెడతామని స్పష్టం చేశారు. అంటరానితనం ఘటనపై విచారణ అధికారిగా విజయ్‌కుమార్‌ను నియమిస్తున్నామని వెల్లడించారు. అసెంబ్లీ వద్ద అంగప్రదర్శన చేసి మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపై కూడా విచారణ చేపడుతున్నామని, డ్యూటీలో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తామని స్పష్టం చేశారు. ఎక్కడో ఉండి సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కుట్రధారులు, పాత్రధారులు అందరినీ శిక్షించేలా విచారణ చేస్తామని, క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో నిన్న కేసీఆర్ ఫామ్‌హౌస్ రోడ్డును శుద్ధీకరణ చేశారని, ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలతో మీటింగ్ పెట్టిన విపక్షనేత కేసీఆర్ చేసిన కుట్ర ఇదేనా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ముందు విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగులను మిగతా 2లో..



## కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలి

- ఆయన ప్రతిపక్ష నేతగా ప్రజలకు సేవ చేయాలి
- సభా మర్యాదలు పాటించాలి
- స్పీకర్‌ను శాసించే హక్కు ఎవరికీ లేదు
- ఫ్యూడల్ భావజాలానికి తెలంగాణలో చోటు లేదు
- డిప్యూటీ సిఎం భట్టి

2 లో..





### ఇకపై ప్రతివారం

# ప్రజల మధ్యే..

- సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- కోనసీమలో 'మీ భూమి-మీ హక్కు' గ్రామసభ

అమరావతి, (వార్త వేదిక సూర్య): సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచడవ పండువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి-మీ హ క్కు' గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు. ప్రతి నెలా ఒకటిన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తుచేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శని వారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో, నాలుగో శనివారం పీ4 (ప్రజలు, ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నా మని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ప్రజలంతా గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి నెలా 9న 'మీ భూమి-మీ హ క్కు' కార్యక్రమం ద్వారా రైతులకు, యజమానులకు రాజముద్రతో మిగతా 2లో..



### రూ.10,021 కోట్లతో

# రైల్వే కారిడార్లు

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్
- నాలుగు పరిధిలో 5 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు
- దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులు
- 7 రైల్వే కారిడార్లలో 4 లేన్ల ట్రాక్ నిర్మాణం
- తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం
- 4,790 గ్రామాలకు రవాణా సదుపాయాలు
- పెరిగనున్న రైళ్ల రాకపోకల సామర్థ్యం
- రైల్వేపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- మీడియాకు వెల్లడించిన అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ: రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్-కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ.2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం-రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,021 కోట్లుగా కేంద్రం పేర్కొంది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మిగతా 2లో..



## ఘట్‌కేసర్ – కాజీపేట రైల్వే మల్టీ ట్రాకింగ్‌కు ఆమోదం

- రూ.2,419 కోట్లతో 110 కిలోమీటర్ల ప్రాజెక్టు
- ప్రధాని మోడీకి బూర నర్సయ్య గౌడ్ కృతజ్ఞతలు

2 లో..

### గవర్నర్

# జోక్యం చేసుకోవాలి

- కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- మాపై దాడులు, అక్రమ సస్పెన్షన్లపై
- ఫిర్యాదు చేశాం: కేటీఆర్




2 లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 113 గురువారం 10 సెప్టెంబర్, 202

## 22 మంది ఎమ్మెల్యేల సస్పెన్షన్

హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై శాసనసభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్ అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజేయుడు, కె.సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందలపై సస్పెన్షన్ వేటు పడింది. సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటన : మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే వి వాంట్ జస్టిస్ అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసన సభా కార్యకలాపాలకు అడ్డు తగిలారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించారు. దీంతో వారిని సభ నుంచి సస్పెండ్ చేయాలని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్షల్స్ అడ్డుకున్నారు. సభాపతికి చేయాల్సిన అవమానాలన్నీ బీఆర్ఎస్ నేతలు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అవమానాలు కొనసాగించే పరిస్థితి మానుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. సభాపతి సూచన చేస్తే వాదన పెట్టుకోకుండా సభ సజావుగా నడిచేలా చూడాలన్నారు. వెల్‌లోకి వచ్చి చేయాల్సిన అవమానాలన్నీ చేసి స్పీకర్‌పై సవాల్ విసురుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రయత్నం చేయొద్దని కోరారు. విభజన తీసుకురావడానికి మరో ప్రయత్నం మంచిది కాదని, సభాపతితో పాటు వారి తల్లిని దూషిస్తే నిరసనలు తెలిపారని అన్నారు.

## రూ.10వేల కోట్లతో రైల్వే కారిడార్లు

(మొదటి పేజీ తరువాయి)

మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల వేగం కూడా పెరు గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని 2029-30 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది. బుల్లెట్ రైలు ప్రారంభోత్స వం 2027లో జరగనుంది. దీని నిర్మాణ పను లు వేగంగా సాగుతున్నాయి. పనులు డిసెం బర్ నాటికి పూర్తవుతాయి. వచ్చే ఏడాది మే-జూన్ నాటికి టెస్టింగ్? కోసం రైలు పట్టాల పైకి వస్తుంది. టెస్టింగ్? పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు. ఇందులో, అరక్కోణం- రేణిగుంట సెక్షన్‌లో 77 కి.మీ.పొడవుతో 3, 4 లేన్ల నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఘట్‌కేసర్- కాజీపేట మధ్య 110 కి.మీ. పొడవుతో నాలుగో లేన్ నిర్మాణానికి రూ.2,419 కోట్లతో ఆమోదం లభించింది. దీంతో పాటు వైట్‌ఫీల్డ్-బంగారుపేట మ ధ్య 47 కిలోమీటర్ల పొడవుతో 3, 4 లైన్ల ని ర్మాణం, 159 కిలోమీటర్ల మేర సేలం-కరూ ర్-దుండిగల్ డబ్లింగ్, 147 కిలోమీటర్ల మేర హోసూర్-ఒమలూరు డబ్లింగ్‌కు ఆమోదం లభించింది.ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో రైళ్ల రాకపోకల సామర్థ్యం పెరిగి, రద్దీ తగ్గనున్న ట్లు ప్రభుత్వం అభిప్రాయపడింది. దేశవ్యాప్తం గా ఉన్న అనేక ప్రముఖ పర్యటక ప్రదేశాలకు రైలు మార్గాలు మెరుగుపడనున్నట్లు తెలిపిం ది. తారాతరిణి ఆలయం, జగన్నాథ ఆలయం (ఝార్సుగూడ సమీపంలోని పురాతన ఆలయం), బంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్, అమర్ కంటక్ ఆలయం, అచానక్‌మార్ టైగర్ రిజర్వ్ వంటి ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రాలకు రైలు కనెక్టివిటీ పెరుగుతుందని అంచనా వేసింది. దీంతో పాటు సరుకు రవాణాకు కూడా ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా బొగ్గు, సిమెంట్, ఇను ము, ఉక్కు వంటి సరుకుల రవాణా సులుభత రం కానుంది. దీనివల్ల ఏడాదికి అదనంగా సుమారు 47 మిలియన్ టన్నుల సరుకు రవా ణాకు మార్గం సులభతరం అవుతుందని ప్ర భుత్వం అంచనా వేసింది. సమగ్ర ప్రణాళిక, భాగస్వాముల సంప్రదింపుల ద్వారా బహుళ-రవాణా అనుసంధానాన్ని, లాజిస్టిక్ సామ ర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పీఎం గతి శక్తి నేషనల్? మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఈ ప్రాజెక్టులు ప్రణాళిక ర చించారు. ఈ ప్రాజెక్టులు ప్రజలు, వస్తువులు, సేవల రవాణాకు నిరంతరాయ అనుసంధా నాన్ని అందిస్తాయని ప్రభుత్వం అభిప్రాయపడింది. రైల్వే నెట్‌వర్క్ పెరగడం వల్ల దేశంలో చమురు దిగుమతులు తగ్గుతాయని అభిప్రాయ పడింది. దాదాపు 12 కోట్ల లీటర్ల చమురు దిగుమతి ఆదా అవుతుందని తెలిపింది. అలాగే, 62 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని పేర్కొంది.

# ఫామ్ హౌజ్ నుంచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బంది పెట్టారని, దళితుడైన సభాపతిని ఘోరమైన పదంతో దూషించారని ఆరోపించారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని, కానీ తల్లిని అవమానిస్తారా? నిలదీశారు. సభాపతికి క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయని గుర్తు చేశారు. అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆరఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు. కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు. ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యలు చర్చకు వస్తే తమ గుట్టు రట్టవుతుందనే భయంతోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుట్రకు తెరతీశారని ఆరోపించారు. బీఆరఎస్ సభ్యులను ఉసిగొలిపి సభకు పంపించారని మండిపడ్డారు. ఎక్కడైతే ఈ కుట్రకు తెరలేచిందని ఆరోపించారో.. అదే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి డప్పులు వాయించేందుకు ప్రయత్నిస్తే అక్కడ శుద్ధీకరణ చేశారని రేవంత్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే నిరసనలో పాల్గొన్న మైదానాన్ని శ్రీరామసేన శుద్ధీకరణ చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటన తెలంగాణలోనూ చోటుచేసుకుందని వ్యాఖ్యానించారు. స్పీకర్ స్థానాన్ని అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని సీఎం పేర్కొన్నారు. సభలో సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజాసమస్యలపై చర్చకు సహకరించాలని కోరారు. అసెంబ్లీ వద్ద అంగప్రదర్శన చేసి మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపై కూడా విచారణ చేపడుతున్నామని, డ్యూటీలో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తామని స్పష్టం చేశారు. ఎక్కడో ఉండి సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కుట్రధారులు, పాత్రధారులు అందరినీ శిక్షించేలా విచారణ చేస్తామని, క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో నిన్న కేసీఆర్ ఫామ్‌హౌస్ రోడ్డును శుద్ధీకరణ చేశారని, ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలతో మీటింగ్ పెట్టిన విపక్షనేత కేసీఆర్ చేసిన కుట్ర ఇదేనా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ముందు విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగులను ఇబ్బంది పెట్టారని, దళితుడైన సభాపతిని ఘోరమైన పదంతో దూషించారని ఆరోపించారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని, కానీ తల్లిని అవమానిస్తారా? నిలదీశారు. సభాపతికి క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయని గుర్తు చేశారు.అంటరానితనం ప్రదర్శించిన వారిపై విచారణకు ఆదేశిస్తున్నాం. కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని కోర్టు ముందు దోషులుగా నిలబెడతాం. అంటరానితనం ఘటనపై విచారణ అధికారిగా విజయ్‌కుమార్‌ను నియమిస్తున్నాం. విచారణాధికారిగా హైదరాబాద్ జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్‌ను నియామిస్తున్నాం. అసెంబ్లీ వద్ద అంగప్రదర్శన చేసి మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపై కూడా విచారణ చేపడుతున్నాం. డ్యూటీలో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తాం. ఎక్కడో ఉండి సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా చర్యలు తీసుకుంటాం. కుట్రధారులు, పాత్రధారులు అందరినీ శిక్షించేలా విచారణ జరుగుతుంది. క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటాం. ఫామ్‌హౌస్ లో భేటీ మొదలుకుని వరుస ఘటనలపై విచారణ జరిపిస్తామన్నారు. దళిత సభాపతిని అవమానించినందుకు అందరి మనోభావాలు దెబ్బతిన్నాయని, స్పీకర్‌ను దూషించడాన్ని ఖండిస్తూ ఎస్సీ ప్రజలు డప్పులతో నిరసన తెలిపారని సీఎం పేర్కొన్నారు. ఎక్కడ కుట్ర జరిగిందో అక్కడ డప్పు మోగించి వాళ్ల నిరసన తెలిపారని, ఫామ్‌హౌస్‌కు చాలా దూరంలో డప్పు కొట్టారే తప్ప ఎవరినీ తిట్టలేదు, దాడి చేయలేదని స్పష్టం చేశారు. దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని మాత్రమే వారు కోరారని, వారికి కేసీఆర్ క్షమాపణలు చెప్పకుండా మరో కుట్రకు ఆదేశించారని వెల్లడించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే శుద్ధి చేశామని బీఆరఎస్ నేత సంధ్యారావు పోస్టు చేశారని, పదేళ్లు సీఎంగా ఉండి విజ్ఞత కలిగిన నాయకుడు ఇలా చేస్తారా? ప్రశ్నించారు. శుద్ధి చేయాల్సింది నేలను కాదని, అంటరానితనం ఆలోచనలను శుద్ధి చేయాలని, తరతరాలుగా వాళ్ల మనసుల్లో ఉన్న కుళ్లు, అంతరాలను శుద్ధి చేయాలని హితవు పలికారు. దళితులు నడిచారని నేలను శుద్ధి చేయించిన దొర అహంకారాన్ని శుద్ధి చేయాలని, దళితులను అవమానించిన ప్రతి ఒక్కరిని చట్టపరంగా కూడా శిక్షిస్తామన్నారు. మల్లికార్జున ఖర్గే, ప్రసా ద్‌కుమార్‌కు జరిగిన అవమానాలు వ్యక్తులకు జరిగినవి కాదని, అణచివేత చర్యలను ఉపేక్షించదన్నారు.

## బీఆర్ఎస్ దళిత వ్యతిరేక వైఖరిపై గవర్నర్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

శుక్లాను కలిసి వినతిపత్రం సమర్పించారు. శాసనసభలో, వెలుపల దళితులు, మహిళల గౌరవం, భద్రత, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 8న శాసనసభలో జరిగిన ఘటనలు ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి అవమానకర వ్యాఖ్యలు చేశారని, ఆయన మరణించిన తల్లిని ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించారని ఆరోపించారు. ఇది స్పీకర్‌ను మాత్రమే కాకుండా దళిత సమాజాన్ని, మహిళలందరినీ అవమానించినట్లేనని వినతిపత్రంలో పేర్కొన్నారు. శాసనసభ ప్రధాన ద్వారం వద్ద మీడియా సమక్షంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు చొక్కా విప్పి నిరసనకు దిగారని, అనంతరం పలువురు అదే విధంగా చేసి పోలీసులపై చొక్కాలు విసిరారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసుల వైపు దూసుకెళ్లి, వారిని తాకుతూ అభ్యంతరకరంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. కేటీఆర్ నేతృత్వంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పోలీసు సిబ్బందిపై, మహిళా పోలీసులపై భౌతికంగా దాడి చేశారని వినతిపత్రంలో ఆరోపించారు.

**దళితులు నడిచిన రహదారుల 'శుద్ధి'**

ఎర్రవల్లి వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్లిన దళితులు.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని మాత్రమే కోరారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. అయితే వారు నడిచిన రహదారులపై పసుపు నీరు, పాలు చల్లి 'శుద్ధి' చేయడం ద్వారా అంటరానితనాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. ఈ చర్యలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దళితులకు ఇచ్చిన హామీ లు, చేపట్టిన కార్యక్రమాలపైనా కాంగ్రెస్ నేతలు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. దళిత ముఖ్యమంత్రి హామీని విస్మరించడం, ఉప ముఖ్యమంత్రి టి. రాజ య్యను పదవి నుంచి తొలగించడం, మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం, ప్రతి దళిత కుటుంబానికి 3ఎకరాల భూమి హామీని అమలు చేయకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. దళితబంధుని ఎన్నికల ప్రచార కార్యక్రమంగా మా ర్చారని, ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన రూ. 1,296 కోట్ల నిధులను ఖర్చు చేయకుండా మిగి ల్చారని ఆరోపించారు. ఘటనలకు ప్రత్యక్షంగా పా ల్పడిన వారితో పాటు బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం లోని అసలు కుట్రదారులపైనా కఠిన చర్యలు తీసుకునేలా జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు గవర్నర్‌ను కోరారు.

## ఘట్‌కేసర్-కాజీపేట రైల్వే మల్టీ ట్రాకింగ్‌కు ఆమోదం

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

ఘట్‌కేసర్—కాజీపేట మధ్య 110 కిలోమీటర్ల రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు రూ.2,419 కోట్లతో ఆమోదం లభించడంపై బీజేపీ తెలంగాణ ఉపాధ్య క్షులు, మాజీ ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన ప్రధా ని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి డా. బూర నర్సయ్య గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపా రు. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్—కాజీపేట కీలక రైల్వే మార్గంలో రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు నాలుగు లైన్ల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని డా. బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. ప్రాజెక్టును 2029—30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

**నాలుగు జిల్లాలకు ప్రయోజనం**

మేడ్చల్—మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, జనగామ, వరంగల్ జిల్లాలకు ఈ ప్రాజెక్టు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని డా. బూర నర్సయ్య గౌడ్ అన్నారు. అదనపు రైల్వే ట్రాక్‌లతో రైళ్ల రద్దీ, ఆలస్యాలు తగ్గడంతో పాటు మరిన్ని ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్లను నడిపేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. హైదరాబాద్—భువనగిరి—యాదాద్రి—జనగామ—వరంగల్ మధ్య రవాణా అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. యాదాద్రి—



భువనగిరి పర్యాటక అభివృద్ధితో పాటు వరంగల్, ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని చెప్పారు. కాజీపేట మీదుగా తూర్పు, మధ్య భారతదేశం వైపు సరుకు రవాణా మరింత సులభతరం అవుతుందని డా. బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. భవిష్యత్తులో సబర్బన్, ప్రాంతీయ రైలు సేవలను విస్తరించేందుకు కూడా పెరిగిన రైల్వే సామర్థ్యం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణలో మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, మెరుగైన రవాణా అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇంతటి కీలకమైన రైల్వే ప్రాజెక్టును మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రివర్గానికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇకపై ప్రజల మధ్యే..

(మొదటి పేజీ తరువాయి)

కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని సీఎం తెలిపారు. భూమిపై యజమానులకు తిరుగులేని హక్కులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు తమ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, రికార్డులను తా రుమారు చేసి ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రమాదకర చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు. "రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరా చకాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. తమకు ఇష్టం లేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే ఇప్పుడు పటిష్ఠమైన రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ఎక్కడా అవకతవకలకు తావులేకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 36 లక్షల




మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 8,582 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి మొత్తం 56 లక్షల పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని కేవలం రూ.1000కి పరిమితం చేయడం ద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరట కల్పించామని అన్నారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటిష్ కాలం నాటి (1908) 22ఏ(1) నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా 1410 మందికి చెందిన 56.37 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తు న్నామని ప్రకటించారు. "గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యలను కొలిక్కి తెస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో వృథాగా కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ కక్షతో కాంట్రాక్టర్‌ను మార్చడం వల్లే పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు ఆలస్యమైందని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఢిల్లీలో సంజీవనిలా పనిచేసిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన గ్రిడ్ ఆధునీకరణ, 3-ఫేజ్ విద్యుత్ సరఫరా పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీశ్, స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొన్నారు.

## కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతిపక్ష నేతగా ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేసీఆర్ చావును కోరుకునే ఉద్దేశం తమ ప్రభుత్వానికి, కాంగ్రెస్ సభ్యులకు, శాసనసభకు లేదని స్పష్టం చేశారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనలపై స్పందించిన భట్టి.. ప్రతి సభ్యుడు సభా నియమావళిని, సభాపతి స్థానాన్ని గౌరవించాలని సూచించారు. పదేపదే వెల్‌లోకి వచ్చి స్పీకర్‌తో వాగ్వాదానికి దిగడం, ఆయన సూచనలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. బెదిరింపులకు భయపడే వారు ఎవరూ ఇక్కడ లేరని, సభా గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం స్పీకర్‌కు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. స్పీకర్‌ను అవమానించేలా వ్యవహరించిన తర్వాత ఇంకా ఏం న్యాయం కావాలని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నిస్తున్నారని భట్టి నిలదీశారు. ''న్యాయం కావాల్సింది దళిత, బహుజన వర్గాలకు. గిరిజనులకు. మీ చేతుల్లో అవమానాలకు గురైన ప్రజలందరికీ న్యాయం కావాలి'' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకత్వం, కార్యకర్తలు దళితులు నడిచిన రహదారులను శుద్ధి చేసినట్లు వచ్చిన ఘటనలపై భట్టి తీవ్రంగా స్పందించారు. ''శుద్ధి చేయాల్సింది నేలలను కాదు.. బుద్ధిని, ఆలోచనలను'' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇలాంటి వివక్షపూరిత, ఫ్యూడల్ భావజాలానికి తెలంగాణలో స్థానం లేదన్నారు.

**సభ సజావుగా సాగేందుకు సహకరించాలి**

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన శాసనసభలో పదేపదే ఆందోళనలు చేసి కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం సరికాదని భట్టి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సహనం పాటిస్తోందన్నారు. సభ్యులందరూ తమ స్థానాల్లో కూర్చొని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు సామాజిక న్యాయం, సమానత్వ విలువలను పరిరక్షించడం అందరి బాధ్యత అన్నారు. ఇలాంటి ఘటనలను మేధావులు, ప్రగతిశీల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

## గవర్నర్ జోక్యం చేసుకోవాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా హామీల అమలులో, పాలనలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గవ ర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపా రు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు గవర్నర్‌ను కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేసినట్లు వెల్ల డించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సంద ర్భంగా తమపై పోలీసులు వ్యవహరిం చిన తీరును ఆధారాలతో సహా గవర్న ర్‌కు వివరిం చినట్లు కేటీఆర్ చెప్పారు. శాసనసభ్యులుగా తమ హక్కులను కాలరాస్తూ సభలోకి రాకుండా రోడ్డుపైనే అడ్డుకున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలపై దాడులు జరిగాయని, తమ పార్టీ నాయకురాలు సునీతా లక్ష్మారెడ్డి చీరను లాగిన ఘటనపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమపై దాడి చేసి, తిరిగి తమపైనే నిందలు మోపే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. పోలీ సులపై ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసినట్లు చెబుతున్న ఏఐ చిత్రాలు, వీడియోలపైనా ఇప్పటికే ఫిర్యాదు చేశామని, తప్పుడు చిత్రాలు, తప్పుడు ఫిర్యాదులతో ప్రచారం చేసేవారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసీఆర్ ఇంటిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దాడికి వెళ్లిన ఘటనను కూడా గవర్నర్ దృష్టికి తీసు కెళ్లినట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చావును కోరుకునే స్థాయికి కాంగ్రెస్ దిగజారిందని ఆరోపించారు. ఆయన ఇంటి వద్ద చావు డప్పు కొట్టడం దుర్మార్గమని విమర్శించారు. ఈ వ్యవహారం వెనుక ముఖ్యమంత్రి ఉన్నారని ఆరోపిస్తూ, కేసీఆర్‌పై దాడికి ప్రయత్నించిన తీరుపై కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. శాసనసభ, శాసనమండలిలో తమను అడ్డుకో వడం, సస్పెండ్ చేయడం వంటి అంశాలను కూడా గవర్నర్‌కు వివరించినట్లు కేటీఆర్ చె ప్పారు. కోర్టులు సూచనలు చేసినా తమను సభల్లోకి రానివ్వకుండా ప్రభుత్వం అడ్డుకుం దని ఆరోపించారు. శాసనమండలి సభ్యులు అనని మాటలను అన్నట్లుగా ఆపాదిస్తూ, జరగని అవమానాన్ని జరిగినట్లు చూపిస్తూ 'దళిత స్పీకర్' పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## సభను అడ్డుకోవడమే బీజేపీ, బీఆర్ఎస్ లక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్ సభ్యుల వ్యవహారశైలిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సభ ప్రారంభమైన తొలిరోజు నుంచి ఇప్పటివరకు రెండు పార్టీల ఏకైక లక్ష్యం సభా కార్యక్రమాలను అడ్డుకోవడంగానే కనిపిస్తోందని విమర్శించారు. స్పీకర్ స్థానాన్ని అవమానించడం, చెప్పరాని పదజాలంతో మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునే విషయమన్నారు. బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో సంబోధించడం సరికాదని కోమటిరెడ్డి అన్నారు. అలాగే స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానిస్తే 'రెస్క్యూ కోసం వచ్చాం' అంటూ బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పదాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్పీకర్ తల్లి గురించి కూడా సభలో ప్రస్తావించి అనవసర వివాదానికి కారణమయ్యారని మంత్రి విమర్శించారు. దళిత స్పీకర్‌ను బీఆర్ఎస్ అవమానిస్తే.. దళిత నాయకుడు మల్లికా ర్జున ఖర్గే పాల్గొన్న వేదికను బీజేపీ శుద్ధి చేయడం మరింత దారుణమని అన్నారు. ''మనం ఏ యుగంలో ఉన్నాం? దళిత నాయకులను అవమానించే స్థాయికి రాజకీయాలు దిగజా రడం బాధాకరం'' అని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ఐదు ద శాబ్దాలుగా ప్రజల మధ్య ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన సీనియర్ నాయకుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఖర్గేను అవ మానించడం ప్రజాస్వామ్యానికే అవమానమన్నారు. రాహుల్ గాంధీ ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తే ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం కూడా దురదృష్టకరమని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ బయట ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నట్లు కనిపించినా.. అసెంబ్లీని అడ్డుకోవడంలో మాత్రం ఒకే విధంగా వ్యవహరిస్తున్నాయని కోమటిరెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ గతంలో చేసిన తప్పులనే బీజేపీ కూడా చేస్తే ప్రజలు ఆ పార్టీని సైతం తిరస్కరిస్తారని హెచ్చరించారు. ప్రభుత్వం చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉందని, సభ్యులు లేవనెత్తే అన్ని అంశాలపై చర్చించేందుకు సిద్ధమని లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారని తెలిపారు. సభా సమయాన్ని వృథా చేయకుండా ప్రజలకు ఉపయోగపడే బిల్లులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.



# రంగారెడ్డి

## దళితులు నడిచినందుకు పసుపు నీళ్లతో శుద్ధీకరణ.. ఆత్మగౌరవాన్ని అవమానించడమే

### - కుల వివక్షను ప్రోత్సహించే చర్యలను ఖండించాలి: ఎన్. ధనుంజయ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :



మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ సమీపంలో దళితులు నడిచారని పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడం అత్యంత అవమానకరమైన, అమానవీయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ కాటేదాన్--మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ తీవ్రంగా ఖండించారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన నేపథ్యంలో ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజలు నడిచిన ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన అవసరం ఉందనే భావన వ్యక్తం చేయడం కుల వివక్షను ప్రతిబింబి స్తుందని అన్నారు. ఈ చర్య దళితులనే కాకుండా భారత రాజ్యాంగం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించ డమేనని పేర్కొన్నారు. దళితులు ఈ దేశ పౌరులని, వారికి ఎక్కడ నడవాలి, ఎక్కడ నిలబడాలి అనే హక్కులను ఎవరూ ప్రశ్నించలేరని స్పష్టం చేశారు. దళితులు నడిచినందుకు శుద్ధీకరణ చేయడం వంటి చర్యలు సామాజిక సమానత్వానికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఇలాంటి చర్యలను ఖండించకుండా ప్రోత్సహిస్తే దళితుల పట్ల బీఆర్ఎస్ పార్టీ వైఖరి ఏమిటనే ప్రశ్న తలెత్తుతుందని ధనుంజయ అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యనైనా సహించబోమని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణం, సమానత్వం, దళితుల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని పిలుపునిచ్చారు.

## రాజేంద్రనగర్‌లో జాతీయ పోషణ మాసం పోస్టర్ ఆవిష్కరణ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :



సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 9 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కవిత, మండల రెవెన్యూ అధికారి బొమ్మ రాములు మాట్లాడుతూ... నెల రోజుల పాటు నిర్వహించే పోషణ మాసం కార్యక్రమాల రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు. ప్రాజెక్టు స్థాయి, వార్డు స్థాయి, ప్రతి అంగన్‌వాడీ కేంద్రం స్థాయిలో వివిధ శాఖల సమ న్వయంతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందితో పాటు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాలు, ఆర్‌బీఎస్‌కే బృందాల సమన్వయంతో 0--6 సంవత్సరాల పిల్లల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా పిల్లల జీవితంలో తొలి రెండు సంవత్సరాలు, తొలి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, ఈ దశలో పోషకాహారం, ఆరోగ్యం, ఎదుగుదలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 0--6 సంవత్సరాల పిల్లల అభివృద్ధి మైలురాళ్లను నమోదు చేయడంతో పాటు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, తల్లులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ పోషణ మాసాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 9:





సంగారెడ్డి జిల్లా సదాశివపేట మైనారిటీ గురుకుల పాఠశాలలో సెప్టెంబర్ 9 కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదాశివపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుమలత పాల్గొన్నారు . ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు తెలంగాణ భాషకు చేసిన సేవలను కొనియాడారు. ప్రజా కవి గా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మొహ్సిన్ మాట్లాడుతూ తెలంగాణ భాష ప్రాముఖ్యత ను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ బసవరాజ్, సౌజన్యలను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఆర్డినేటర్ అర్జున్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైలార్దేవపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



### - ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవపల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు, పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ నిర్మాణంలో గురువులు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### మంథని మండలంలో పలు పాఠశాలలు, రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





మంథని, సెప్టెంబర్ -09 ( వార్త వేదిక సూర్య ):

పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల, భట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల, మల్లారం ఎంపీపీఎస్ పాఠశాల, ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, స్వర్ణపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలను బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు.

ప్రతి విద్యార్థికి కనీస విద్యా నైపుణ్యాలు కల్పించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

ఉపాధ్యాయులు ఫౌండేషనల్ లీటరసీ అండ్ నూమట?రేసీ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని ఆదేశించారు.

విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు.

విద్యార్థుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ

ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నట్లయితే సంబంధిత తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదించి, కారణాలను తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రతి పాఠశాలలో నెలకోసారి తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులకు వివరించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి చిన్నారి పట్ల మనం చూపించే శ్రద్ధ మన బోధనలోనూ, విద్యార్థుల అభ్యసనలోనూ స్పష్టంగా కనిపించాలి. ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎం.పి. ఓ.షబ్బీర్ పాషా, ఏఈ పి.ఆర్. జగదీశ్,సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేకు ప్రజలు సహకరించాలి

### జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



మంథని, సెప్టెంబర్ -09,( వార్త వేదిక సూర్య దినపత్రిక):

జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)-2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపానికి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను ఆహ్వానించిన ఎంవైఏ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 09(వార్త వేదిక సూర్య)

బౌద్ధనగర్ ప్రాంతంలో ఎంవైఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కర్నాటి ఆనంద్ కుమార్ నాయకత్వంలో గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపం భక్తులతో కళకళలాడుతోంది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ను గణేష్ మండపానికి సాదరంగా ఆహ్వానించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మండపానికి విచ్చేసే ఆయనకు ఘన స్వాగతం పలికి, గణనాథుని ఆశీస్సులు పొందేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు,మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది ఒగ్గు శ్రీధర్, నాగరాజు, రవి, మల్లేష్, శివ, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, ఆనందాస్ కరుణాకర్, మధు, శెట్టి సాయి కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆమంచ బ్రహ్మ సాయి, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామల, శివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులుగా కాకతీయ ఉపాధ్యాయులు

### కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి

మంథని, సెప్టెంబర్ -09 ( వార్త వేదిక సూర్య):



ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయులుగా కాకతీయ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. మంథని పట్టణంలో కాకతీయ పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు దేవేందర్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు శరత్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిని బుధవారం ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, పెద్దపెల్లి మండల విద్యాధికారి సురేందర్, పెద్దపల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు కేశవరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుల ఎన్నికైన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు గణనీయమైన సేవలు అందించినందుకు పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కావడం జరిగిందని, వారికి విద్యార్థులు అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులను విజయతీరాలకు తీసుకువెళ్లడానికి మా ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు.

## వీధి దీపాలు లేక తీవ్ర అంధకారంలో కాటేదాన్ కాలనీలు: ఎస్. వెంకటేష్ ఆందోళన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :



కాటేదాన్ డివిజన్ పరిధిలోని మోహన్ రెడ్డి నగర్, బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్, బృందావన్ కాలనీ, ఎల్‌బీ నగర్, ఆర్జన్ బస్తీ, ఆదర్శనగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర అంధకారంలో అల్లలాడుతున్నారని కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలి వర్షాలకు తోడు చీకటి కారణంగా విషపురుగులు, పాములు ఇళ్లలోకి వస్తున్నాయని, నిలిచిన నీటి వల్ల దోమలు పెరిగి చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ?అలాగే దరుహాలుం మదర్సా నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో చీకటిని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు మహిళలను వేధిస్తున్నారని, దొంగతనాల భయం పెరిగిందని పేర్కొన్నారు. ఈ మార్గంలో పోలీసు పెట్రోలింగ్ కూడా లేదని విమర్శించారు. ?ఉన్నతాధికారులు, పోలీసు శాఖ వెంటనే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పెట్రోలింగ్ పెంచి భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, గుమ్మడి మైసి రెడ్డి, గంజి రాజు, కొంపల్లి జగదీష్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, అశోక్ కుమార్, రామస్వామి, సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కోడకంచి ఉపాధ్యాయుడికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

హైదరాబాద్( వార్త వేదిక సూర్య దినపత్రిక)

జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న కవి మొగలిమాల ప్రతిష్ఠాత్మక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జాతీయస్థాయి అధ్యక్షుడు డాక్టర్ బాబురావు, డాక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, డాక్టర్ రమేష్ బాబు చేతుల మీదుగా మొగలిమాల పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొగలిమాలను ప్రోత్సహించి, సహకరించిన అమీన్‌పూర్ లయన్స్ క్లబ్ పెద్దలు మంగళపర్తి వెంకటేశం, పట్నం సురేందర్, కృష్ణా గౌడ్, సిద్ధి రాములు, కరుణాకర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మొగలిమాల సాధించిన ఈ ఘనత పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 113
గురువారం 10 సెప్టెంబర్ 2026

## హైదరాబాద్ విమోచన స్ఫూర్తిని ఘనంగా చాటుదాం

### బిజెపి నాయకులు - కొంతం నరేష్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 09(వార్త వేదిక సూర్య)**

ఈ నెల 17వ తేదిన పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే హైదరాబాద్ విమోచన స్ఫూర్తిని ఘనంగా చాటుదామని బిజెపి నాయకులు కొంతం నరేష్ తెలిపారు. ఈ వేడుకల నేపథ్యంలో బొగ్గు గనుగుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణ, నాయకులకు అప్పగించాల్సిన బాధ్యతలు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొంతం నరేష్ మాట్లాడుతూ..హైదరాబాద్ విమోచన కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విమోచన స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి మరియు జిల్లా స్థాయి నాయకులు రాజశేఖర్ రెడ్డి, నెమలి ఆనంద్, భానుక మల్లికార్జున్,బియ్యం శ్రీనివాస్, నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వనంపల్లి జైపాల్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :**



తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ నాలుగో మహాసభలు సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతానికి చెందిన, తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు కామ్రేడ్ వనంపల్లి జైపాల్‌రెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకత్వాన్ని గుర్తించి తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం గర్వంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాబోయే రోజుల్లో కూడా కార్మికుల సమస్యలపై నిరంతరం ముందుండి పోరాటాలు కొనసాగిస్తానని తెలిపారు.

## పాపిరెడ్డినగర్‌లో భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు.

### శ్రీ వీరాంజనేయ శివాలయంలో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు.

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (వార్త వేదిక సూర్య) :**



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పాపిరెడ్డినగర్‌లోని శ్రీ వీరాంజనేయ శివాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ మండపంలో నిర్వహించిన ఈ వ్రత కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు పరమకుష వేంకట చార్యులు, గంగాధర్ ఆధ్వర్యంలో వేదమంత్రాల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా మహిళలు తమ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు కలగాలని వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. సామూహికంగా నిర్వహించిన వ్రతంతో ఆలయ పరిసరాల్లో భక్తి భావం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి, ప్రభాకర్, పి. శంకర్‌రెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 12 వ బెటాలియన్‌లో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )**

12 వ బెటాలియన్ అన్నేపర్తిలో తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ బి. రామకృష్ణ ఆధ్వర్యంలో అడిషనల్ కమాండెంట్ యల్ నాగేశ్వర్ రావు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల సమస్యలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచనలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న కె. మహేందర్, డాక్టర్ షర్మిలా దేవి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ స్టాఫ్ పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గేం రాజేశ్

**మంథని, సెప్టెంబర్ 9: (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ దళిత నేత శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ లు మంగళవారం మంథని లోని అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం ఇచ్చి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్ ను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే రోజుల్లో దళితులు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోటికర్ కిషన్ , పేరావేని లింగయ్య, జంబోజు సమ్మయ్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, , తోకల మల్లేష్, ఎరుకల రమేష్, పెట్టం రామస్వామి, దోరగోర్ల శ్రీనివాసు, అక్కపాక సది, ఆకుల శ్రీనివాసు, పచ్చిక దేవేందర్, మంథని శ్రీనివాస్, నాంపల్లి సతీష్, జంజర్ల సైలేందర్, రాదారపు సతీష్, కాశిపేట రాములు, పెట్టం రామస్వామి, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ కార్మికులకి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (వార్త వేదిక సూర్య) :**

బొల్లారం ఇండస్ట్రీ ఏరియాలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ టీఎం మిశ్రా అనే సెక్యూరిటీ కాంట్రాక్టర్ గత 2022లో ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ కు రావాల్సిన 50000/- రూపాయలు సెక్యూరిటీ గాడ్స్ కు ఇవ్వాల్సి ఉండగా అవి కంపెనీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇవ్వకపోవడంతో గత కొన్ని రోజుల నుంచి కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా పనిచేస్తున్న ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ విధులు మానేశారు. ముగ్గురు సెక్యూరిటీ గాడ్స్ కు మొత్తం రావలసిన గత సంవత్సరం 2022, లో సెక్యూరిటీ గాడ్స్ ముగ్గిరీ కి కలిపి మొత్తం 50వేల/- రూపాయలు రావాల్సి ఉండగా సెక్యూరిటీ గాడ్స్ కి వేతనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవారు. సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయ కుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గాడ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "బొల్లారం ఇండస్ట్రీ లోకి వచ్చి" కంపెనీతో మాట్లాడి ఆ ముగ్గురు డబ్బులు సెక్యూరిటీ కాంట్రాక్టర్ కు ముగ్గురు గాడ్స్ 50వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేతనాన్ని మొత్తం సెక్యూరిటీ కాంట్రాక్టర్ కి ఇప్పించడం జరిగింది. సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ జయంతి వేడుకలు



### అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి , సెప్టెంబర్ -09: ( వార్త వేదిక సూర్య ):**

?ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు. ?బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారికంగా నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని, ప్రజాకవి కాళోజీ రచనలు, సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, ముఖ్యంగా యువత కాళోజీ ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలలో మూడంచల టూరిజం అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక




### జిల్లాలో 5 టూరిజం డెస్టినేషన్ పాయింట్లు గుర్తింపు

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )**

నల్గొండ జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు.నాలుగు పర్యాటక ప్రాంతాలలో ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణానికి భూమిని గుర్తించడం జరిగిందని, ఇందుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు రాష్ట్ర శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ కు తెలియజేశారు.

బుధవారం పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, టూరిజం అధికారులతో పర్యాటక అభివృద్ధి, ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, సి ఎస్ ఆర్ నిధుల సమీకరణ, జిల్లాలలో మూడంచల టూరిజం అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక ,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో టూరిజం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో 5 టూరిజం డెస్టినేషన్ పాయింట్లు గుర్తించడం జరిగిందని, నాగార్జునసాగర్ తిరుగు జలాలతో ఏర్పాటైన వైజాగ్ కాలనీ కి సెలవు రోజుల్లో హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నారని, ఇక్కడ వాటర్ స్పోర్ట్స్, రాక్ క్లైమ్బింగుకు మంచి అవకాశం ఉందని, అయితే ఇక్కడ పర్యాటకులు బస చేసేందుకు హోటళు ,, వసతి లేదని, ఇక్కడ హోటల్ నిర్మాణానికి భూమి గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాగే నల్గొండ పట్టణం సమీపంలో ఎంతో ప్రసిద్ధి చెందిన ఛాయా సోమేశ్వర దేవాలయం, పచ్చల సోమేశ్వర దేవాలయంతోపాటు , చెరువుగట్టు దేవాలయాలు ఉన్నాయని, ఈ రెండు ప్రాంతాలలో స్థలం ఉందని, పర్యాటక అభివృద్ధికి ఈ రెండు ప్రత్యేకించి టెంపుల్ టూరిజం అభివృద్ధికి ఈ సర్క్యూట్ బాగుంటుందని తెలిపారు. దేవరకొండ కోట లో సౌకర్యాలు మెరుగుపరిస్తే అక్కడ పర్యాటకం ఇంకా అభివృద్ధి చెందుతుందని, ప్రస్తుతం తక్కువ మొత్తంలో పర్యాటకులకు సౌకర్యాలు ఉన్నాయని, కేవలం ఒకే ఒక సెక్యూరిటీ గార్డ్ ఉన్నారని, దేవరకొండ కోట అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 26న ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కన్సల్టెంట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, కల్చర్, హెరిటేజ్ డైరెక్టర్లు రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, జిల్లా టూరిజం అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, తదితరులు హాజరయ్యారు.



# నల్లగొండ



## శాసనాలు,తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని జిల్లా పర్యాటక శాఖ అధికారికి తెలియజేయండి : జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )**

నల్గొండ జిల్లా చరిత్ర, సంస్కృతిని తెలియజేసే అనేక శాసనాలు, తాళపత్ర గ్రంధాలు ఉన్నాయని, అయితే జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఉన్న ఈ శాసనాలు, తాళపత్ర గ్రంధాలు ఎక్కడైనా గుర్తించినట్లయితే వెంటనే జిల్లా పర్యటక శాఖ అధికారికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో కోరారు. వీటి ద్వారా నల్గొండ జిల్లాకు సంబంధించిన పూర్వ చరిత్రను, సంస్కృతిని తెలుసుకునేందుకు అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు, చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలు,ఔత్సాహికులు వారి పరిధిలో శాసనాలకు సంబంధించిన ఫోటోలు, శాసనాలు లేదా తాళపత్ర గ్రంధాలకు సంబంధించిన సమాచారాన్ని, అలాగే శాసనాల ఫోటోలను,తాళపత్ర గ్రంధాలను జిల్లా యంత్రాంగాయానికి తెలియజేయాలని కోరారు. వీటిని సంరక్షించడంతోపాటు, భవిష్యత్తులో వీటి ఆధారంగా నల్గొండ జిల్లా చరిత్ర, సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.వీటి వివరాలను జిల్లా పర్యాటక శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ కి అందజేయాలని వివరాలకు పర్యాటక శాఖ అధికారి ఫోన్ నెంబర్ 80744 87020 కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

### శాంతి సంఘ సభ్యుల సమావేశంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి..

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )**




రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి సూచించారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాల భద్రత తదితర అంశాలపై శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ సోదరభావంతో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.

ప్రతి గణేష్ మండపాన్ని నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో కూడా మండపాల వద్ద భద్రత ఉండేలా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఊరేగింపుల్లో మద్యం సేవించి పాల్గొనడం, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నివారించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత అత్యుత్సాహానికి లోనై ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, వదంతులు, ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు, అభ్యంతరకర వీడియోలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు లేదా కంటెంట్‌ను ప్రచారం చేయవద్దని డీఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లు చేస్తామని, వాహనదారులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని కోరారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠ, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని సూచించారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి నినాదాలు, వ్యాఖ్యలు లేదా కార్యక్రమాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు."వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలి. ప్రతి ఒక్కరి సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందాం" అని డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్‌డీఓ అశోక్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమేర్, శాంతి సంఘ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, వేరెల్లి చంద్రశేఖర్, కర్నాటి యాదగిరి, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సీఐలు రాజశేఖర్ రెడ్డి, ఆదిరెడ్డి, ఎస్ఐలు సైదాబాబు, శివకుమార్, ఇతర పోలీస్ అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ పోటీలు

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ కేంద్రం నల్గొండ ద్వారా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వి.బి.వై.ఎల్.డి )--2027 జాతీయస్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు గల యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడం, రాజకీయ నేపథ్యం లేని ప్రతిభావంతులైన యువతను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. తెలుగు సహా 22 అధికారిక భాషల్లో క్విజ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. క్విజ్, వ్యాసరచన, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఐదు దశల ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. తుది విజేతలకు న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి డైలాగ్‌లో పాల్గొని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో దేశాభివృద్ధిపై తమ ఆలోచనలను వివరించే అవకాశం లభిస్తుందని చెప్పారు.ఆసక్తి ఉన్న యువత సెప్టెంబర్ 30, 2026లోపు ఉచితంగా రిజిస్టర్ చేసుకుని పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణారెడ్డి, నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోటయ్య, కొండనాయక్, బాబురావు, ప్రసాద్, వెంకటేష్, యూత్ వాలంటీర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు..

### రౌడీ షీటర్లకు నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి హెచ్చరిక..

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నల్గొండ సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు బుధవారం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ టౌన్ పరిధిలోని 75 మంది రౌడీ షీటర్లతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 150 మంది రౌడీ షీటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, గతంలో నేరాలకు పాల్పడిన వారు తమ నేర ప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి, ఇకపై ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా సాధారణ పౌరులుగా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. వినాయక ఉత్సవాల సమయంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, గొడవల్లో జోక్యం చేసుకున్నా లేదా నేరాలకు పాల్పడినా పీడీ యాక్ట్ తో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు సబ్ డివిజన్ పరిధిలో 125 మంది రౌడీ షీటర్లపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి,సంబంధిత ఏం.ఆర్.ఓ ల దగ్గర రూ.2 లక్షల బైండ్ ఓవర్, 6 నెలల కాలపరిమితితో బైండ్ ఓవర్ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని తెలిపారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడుచుకుని కుటుంబంతో కలిసి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా పోలీసులు సహించబోరని డీఎస్పీ కె. శివరాం రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, ఎస్ఐలు సైదాబాబు, శివప్రసాద్, ముత్తయ్య, పోలీస్ సిబ్బంది షకీల్, శంకర్, అంజయ్య, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.





## శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ దుర్మార్గం

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా 17 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల మొత్తం సెషన్ కాలానికి సస్పెండ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై సభలో గళం విప్పకుండా, ప్రతిపక్షాల నోరు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధమైన అప్రజాస్వామిక నిర్ణయానికి ఒడిగట్టిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యానికి దేవాలయాల వంటి శాసనసభల్లో ప్రజాప్రతినిధులకు మాట్లాడే హక్కును కాలరాయడం దారుణమన్నారు. కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి సీనియర్ నేతలను సభ నుంచి బహిష్కరించడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపబోదని, ప్రజల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. సస్పెన్షన్ వేటు పడిన బీఆర్ఎస్ శాసనసభ్యులకు నల్గొండ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణుల తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా పల్లా దేవేందర్ రెడ్డి ఎన్నిక

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తా వేదిక సూర్య )



ఏఐటీయూసి తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నల్లగొండకు చెందిన పల్లా దేవేందర్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులు డి వెంకన్న, సహాయ కార్యదర్శి ఎండి జానీ, వి లెనిన్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 6,7, 8 తేదీల్లో కరీంనగర్ లో జరిగిన ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలో పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా ఎన్నిక కావడం జరిగిందని. కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండ గా ఉన్నారు అని అన్నారు. రాబోయే కాలంలో పాలకుల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ఈ రాష్ట్ర మహాసభలో కార్యక్రమాల రూపొందించినట్లు వారూ తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నూనె రామస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కె ఎస్ రెడ్డి, ఎన్ వెంకటేశ్వర్లు ఎన్నికైనరాని తెలిపారు.

## ఉప సర్పంచులు చెక్ పవర్ రద్దు చేయాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా నలుమూలల నుండి వచ్చినటువంటి దాదాపు 100 మంది సర్పంచులు ధర్నా నిర్వహించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా గ్రామాల్లో సర్పంచులు అధికారంలోకి వచ్చి 8నెలలు కావస్తున్నా 2018 చట్టం ప్రకారం ఉప సర్పంచులకు ఉన్న జాయింట్ చెక్ పవర్ వల్ల గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా మారింది. సర్పంచులు చేసే చిన్న చిన్న పనులకు కూడా వాటర్ సప్లై, డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్ వంటి వాటికి కూడా ఉప సర్పంచుల సంతకం చేయకపోవడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉప సర్పంచ్ ల జాయింట్ చెక్ పవర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సంస్థల యంఎల్సి ఎన్నికల్లో గ్రామ మొదటి పౌరులైన సర్పంచ్ కు ఓటు హక్కు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు ఇస్తున్న 6500 గౌరవ వేతనాన్ని కనీసం 25,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నుండి రావాల్సిన నిధులను వెంటనే గ్రామ పంచాయతీ ఖాతాలకు విడుదల చేయాలని, మరియు ఈ మధ్యనే రిలీజ్ అయిన నిధులను గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు వార్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రామ్ భీష్మ సర్పంచులు సుప్రియ, రాజు, శ్రీను, శ్యామ్, సంద మల్లేష్, సైదులు, రమేష్, పద్మ, పుష్ప, శ్రీలత లక్ష్మమ్మ, అంజమ్మ, బాల వెంకటయ్య, చిన్న రాములు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12న జాతీయ మెగా లోక్ అదాలత్

### జిల్లాఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

### రాజీ మార్గమే రాజ మార్గం

### జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు తక్షణ న్యాయం



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని,చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి నిర్వహిస్తున్న ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. జిల్లాలో నమోదైన డిటెక్టివ్ డిపార్ట్మెంట్ (ఐఐ) కేసులు ,ఈ పెట్టీ కేసులు, చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు.న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని, కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలనలో భాగంగా అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారురాలు అనిత తనకు మంజూరైన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని బుధవారం గృహప్రవేశం చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి నూతన గృహాన్ని సందర్శించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారురాలు అనిత ఆమె భర్త రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని,మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకున్న అనిత కుటుంబాన్ని కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవడం అభినందనీయమని,

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో, చెన్నారం సర్పంచ్ ప్రేమలత, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీకి మేయర్ గుమ్మల మమత ఘన నివాళి



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తన రచనలు, కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం నిరంతరం గొంతెత్తిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సాధారణ ప్రజల సమస్యలను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ ప్రజాకవిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కాళోజీ ఆశయాలు, స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ప్రజల పక్షాన నిలబడి, అన్యాయాన్ని ప్రశ్నించిన కాళోజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మేయర్ తెలిపారు. ఆయన జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా కాళోజీ చేసిన సేవలను స్మరించుకోవడంతో పాటు ఆయన ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, మున్సిపల్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఫైజ్, పందు రెడ్డి తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావుకు నివాళులర్పించారు.

## ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 112వ జయంతి

### జిల్లా అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు.

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య ) :




నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు గారి 112వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి, కాళోజీ నారాయణరావు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ భాషా సంస్కృతులకు, ప్రజా చైతన్యానికి కాళోజీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. "అన్యాయాన్ని ఎదిరిస్తేనే నా గొడవ ఆగుతుంది" అని నినదించి, తన కలం ద్వారా ప్రజలను చైతన్య పరిచిన యోధుడని పేర్కొన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా నిర్వహించడం ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవమని, నేటి తరం యువత, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కాళోజీ గారి జీవితాన్ని, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణయ్య, ఆర్ఐ జగన్, ఎస్ఐలు రమేష్,రామ్ లాల్, ఆర్ ఎస్ ఐ ప్రశాంత్,గౌస్ పాషా, శివాజీ జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామానికి చెందిన కీ.శే. చర్లకోల శ్వేత ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వగ్రామమైన ఆవంచలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు. శ్వేత విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి సమర్పించి ఆమెను స్మరించుకున్నారు. అనంతరం శ్వేత కుమార్తె స్ఫూర్తి, కుమారుడు స్వరణ్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్వేతతో ఉన్న అనుబంధాన్ని, ఆమెతో గడిపిన జ్ఞాపకాలను కుటుంబ సభ్యులతో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పంచుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, శ్వేత భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె జ్ఞాపకాలు, ఆత్మీయత ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ద్వితీయ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, గ్రామస్థులు పాల్గొని శ్వేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు శ్వేతను స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళి అర్పించారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 113
గురువారం
10 సెప్టెంబర్ 2026



## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి...

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వీరాపూర్ గ్రామంలో గ్రామసభ, సర్ ఫేజ్--2 కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి కుల్కచర్ల--చౌడాపూర్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్ ప్రక్రియపై ప్రజలు అవగాహన పెంచుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కోరారు.

ఎలాంటి అర్హుడి ఓటు హక్కు తొలగిపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన పత్రాలు, వివరాలను అధికారులకు అందించి సర్ ప్రక్రియకు సహకరించాలని అశోక్ కుమార్ సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఏఈ అర్ ఓ రమేష్, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకట రాములు, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాములు, వార్డు సభ్యుడు దశరథ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన.. యువతతో శాంతి కమిటీ సమావేశం..

### గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి..
### డీజే నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..
### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..
### నవాబుపేట ఎస్సై వి. నరేందర్

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్తావేదిక సూర్య):







నవాబుపేట పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసు అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, మైనారిటీ వర్గాల పెద్దలు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీసులు ఎస్సై నరేందర్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటీపీ , ఎటిఎం పిన్ , యూపీఐ పిన్ , సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఫేక్ కాల్స్, లింకులు, కేవైసీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు సమాచారం అందించాలని సూచించారు.

అనంతరం గణేష్ ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశంలో పోలీసులు పలు సూచనలు చేశారు. మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు.

డీజేలు, లౌడ్‌స్పీకర్ల వినియోగంలో నిబంధనలు, శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలని సురేష్ బాబు, ఎస్ఐ నరేందర్ కోరారు.

సోషల్ మీడియాలో పుకార్లు, వివాదాస్పద పోస్టులు, రెచ్చగొట్టే సందేశాలను ప్రచారం చేయవద్దని, ఇతర మతాల పట్ల గౌరవంతో వ్యవహరిస్తూ శాంతి, సామరస్యాన్ని కాపాడాలని పోలీసులు సూచించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా మండపాల నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

"గణేష్ ఉత్సవాలు భక్తి, భద్రత, సోదరభావంతో జరుపుకోవాలి. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి" అని పోలీసులు సూచించారు. సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రతినిధులు పోలీసులకు తమ సహకారం అందిస్తామని తెలిపారు.

# కాళోజీ సేవలను స్మరించుకున్న జిల్లా ఎస్పీ



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9(వార్త వేదిక సూర్య ):

తెలంగాణ ప్రజాకవి, ప్రముఖ సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల సమస్యలను సమాజం ముందుకు తీసుకువచ్చిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సామాజిక పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కాళోజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

అన్యాయం, అసమానతలు, సామాజిక రుగ్మతలను నిర్భయంగా ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపిన కాళోజీ ఆలోచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం వంటి కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ప్రజల సమస్యలను తన సాహిత్యంలో ప్రతిబింబించి, సమాజంలో మార్పు కోసం కృషి చేసిన కాళోజీ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సానుభూతితో విని, చట్టపరంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని మరింత పెంచే విధంగా సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అన్నారు.

కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

# బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు..



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):

దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ 5, 7, 8వ వార్డులకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం హైదరాబాద్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ ) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మున్సిపల్ చైర్మన్ బాలకోటి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో చెన్నగౌడ్, నారాయణ గౌడ్, రఘు గౌడ్, మనోహర్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, యుగేంధర్ గౌడ్, నిరంజన్, మీర్, జహంగీర్, మహబూబ్, ఫరీద్, హుస్సేన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా పాలన, దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అఫ్రోజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ పాషా, ముత్యాల నర్సింహులు, చీకురి రమేష్, ముస్తాక్ షేక్ సాబెర్, సైఫ్, శంకర్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర అభివృద్ధికి రూ.73.50 కోట్ల నిధులు



## రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9(వార్త వేదిక సూర్య ):

దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రహదారులు, వంతెనల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం మొత్తం రూ.73.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీఓ నం.477, 478లను జారీ చేసింది. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ ) ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని రహదారులు, వంతెనల నిర్మాణానికి సంబంధించిన అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతిని ఎమ్మెల్యేకు అందజేశారు.

**మంజూరైన నిధులతో చేపట్టనున్న ప్రధాన పనులు:**

పోతులమడుగు--గోపన్నపల్లి మార్గంలో ఎచ్ ఎల్ బి నిర్మాణానికి రూ.4 కోట్లు

చిన్నవడ్డెమాన్--ఉంద్యాల మార్గంలో ఎచ్ ఎల్ బి నిర్మాణానికి రూ.3 కోట్లు

పోల్కంపల్లి ఎస్సీ కాలనీ--కప్పేట మార్గంలో ఎచ్ ఎల్ బి కు రూ.3.60 కోట్లు

ఎన్ ఎచ్ -44--ఇస్రంపల్లి--పెద్దమునగాల చెడ్--కౌకుంట్ల రహదారి అభివృద్ధి, ఎచ్ ఎల్ బి కు రూ.35 కోట్లు

డోకూర్--చౌడర్‌పల్లి మార్గంలో రెండు బ్రిడ్జిలకు రూ.7.20 కోట్లు

కౌకుంట్ల--రేకులంపల్లి మార్గంలో బ్రిడ్జికి రూ.1.80 కోట్లు

ఫరీద్‌పూర్ పీఆర్ రోడ్డు--గోప్యానాయక్ తండా మార్గంలో బ్రిడ్జికి రూ.3.60 కోట్లు

తిమ్మాపూర్--జనంపేట మార్గంలో బ్రిడ్జికి రూ.2.70 కోట్లు

దేవరకద్ర--ఆత్మకూర్ ్రాఔణ రోడ్డులో కౌకుంట్ల--రాచాల, ఇస్రాంపల్లి వద్ద బ్రిడ్జికి రూ.5.40 కోట్లు

మదనాపూర్--ఎన్ ఎచ్ -44 మార్గంలో పాలెం, దంతనూర్, రామనంతపూర్ మీదుగా బ్రిడ్జి నిర్మాణానికి రూ.7.20 కోట్లు

ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం కానున్నాయి. గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు రైతులు, విద్యార్థులు, ప్రజలకు ప్రయోజనం కలగనుంది. నియోజకవర్గ అభివృద్ధికి రూ.73.50 కోట్ల నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ం



# మహబూబ్‌నగర్



## ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):



కీ.శే. శ్రీమతి చర్లకొల శ్వేత ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ప్రారంభించారు.

రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్యాంప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డా. లక్ష్మారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి విస్తరిస్తోందని, వివిధ రకాల క్యాన్సర్లతో అనేక మంది బాధపడుతున్నారని అన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత బాధపడటం కంటే ముందుగానే పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు.

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సరైన చికిత్స ద్వారా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచడంతో పాటు, వ్యాధిని ముందుగానే గుర్తించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత స్క్రీనింగ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రేపు కూడా గౌడ ఫంక్షన్ హాల్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగుతాయని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి కోరారు.

# వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలను ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (వార్త వేదిక సూర్య):



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు దేవరకద్ర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు బుధవారం దేవరకద్ర పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీర్లపల్లి శంకర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజాజీవితంలో ఉన్న నాయకులపై గౌరవప్రదమైన భాషను ఉపయోగించాలని సూచించారు. వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌకుంట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేబీఆర్ గౌడ్, ఉపాధ్యక్షుడు విజయ్, కౌకుంట్ల గ్రామ అధ్యక్షుడు శివకుమార్, మండల జనరల్ సెక్రెటరీ కురువ రవి, తిరుమలాపూర్ గ్రామ అధ్యక్షుడు భాస్కర్, పుట్టపల్లి గ్రామ అధ్యక్షుడు బీచ్‌పల్లి, ముచ్చింతల గ్రామ అధ్యక్షుడు మార్క రాజు, అమీర్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- సిఐ మన్మథ కుమార్

**చౌటుప్పల్ సెప్టెంబర్ 9 వార్తా వేదిక సూర్య.** విద్యార్థులు యువత డ్రగ్స్ గంజాయి కి దూరంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ. మన్మథ కుమార్ అన్నారు. డివైఎఫ్ఐ మూడవ జిల్లా మహాసభ సందర్భంగా డ్రగ్స్ గంజాయి నిర్మూలించాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని అరవింద జూనియర్ కళాశాలలో బుధవారం సెమినార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మన్మథ కుమార్, సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువజన సంఘం యువజన పోరాటాలకే పరి మితం కాకుండా విద్యార్థుల యువజనుల అవ గాహన కోసం సమాజ మార్పు కై ముందుండి పని చేస్తుందని అన్నారు గ్రామాలలో ఎక్కడ డ్రగ్స్ గంజాయి కనిపించిన పోలీసు యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మొబైల్ ఫోన్లకు బానిస కావద్దని అన్నారు. మొబైల్ ఫోన్లో సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతా ఉన్నాయని అన్నారు. అదే విధంగా ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తుల శంకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ డివై ఎఫ్ఐ జిల్లా మూడో మహాసభలు ప్రధానంగా స్థా నిక యువతకు స్థానిక పరిశ్రమలు ఉద్యోగ అవ కాశాలు కల్పించాలని, కాలుష్యన్ని అరికట్టాలను ప్రధాన అజెండాతో ఈ జిల్లా మహాసభలు నడవబోతా ఉన్న అని అన్నారు యువజన సమ స్యల మీద ప్రధానంగా చర్చించి పోరాటాల ప్రణా ళికను రూపొందించుకొని భవిష్యత్తు కార్యచ రణను ప్రకటిస్తారని అన్నారు ఈ మహాసభకు జిల్లా వ్యాప్తంగా 300 మంది యువ ప్రతినిధులు హాజరవుతున్నారు అన్నారు ఈ సెమినార్ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ దుర్గయ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఖయ్యూం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు జింకల మహేష్, అధ్యాపకులు రమేష్ పాల్గొన్నారు.



# వలిగొండలో మండల స్థాయి క్రీడోత్సవాలు -2026 ప్రారంభం

**వలిగొండ, సెప్టెంబర్ 9 (వార్తావేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడోత్సవాలు--2026 బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నారు. అండర్--14, అండర్--17 బాలబాలికల విభాగాల్లో ఖో--ఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. క్రీడోత్సవాలను ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూలి నిరంతర సాధన, క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. గెలుపు--ఓటములను సమానంగా స్వీకరిస్తూ ప్రత్యర్థులను గౌరవించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, ఉప సర్పంచ్ మలుగ మాధవి, ఏఏపీసీ చైర్మన్ విజయలక్ష్మి, ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల వెంకటేశం, జీహెచ్ఎంలు నరేష్, శ్రీకృష్ణ ప్రసాద్, కనకదుర్గ, ఏసీఎఫ్ జి. చండిదాస్, టీజీపీఈటీఏ జిల్లా అధ్యక్షుడు మల్లేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్, ఏడీఈ మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 9 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కంచరకుంట్ల కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం బుధవారం మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగామోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ వినాయక మండపం కోసం 15 లక్షల విలువైన స్థలం విరాళం గా ఇచ్చి, మండప నిర్మాణం జరిపించిన కంచరకుంట్ల సత్తి రెడ్డి జానకమ్మ అభినందించారు . ఈ భూ దానం చేసినవారికి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని చెప్పారు. కాలనీ వాసులు చెత్త ని చెత్త వాహనాలలోని వేయాలని. పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానిక కౌన్సిలర్స్ పాక చిరంజీవి మాట్లాడుతూ భూదాత కంచరకుంట్ల కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. కాలనీ అభి వృద్ధికి ఎల్లపుడు కృషి చేస్తామన్నారు. సర్ ప్రోగ్రామ్ పైన అవగాహన కల్పించారు. 17 వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ లో వెనకబడిన కాలనీలు గా ఉన్న కంచరకుంట్ల కాలనీ వాసులందరూ ఒక సొసైటీ గా ఏర్పడి కాలనీ సమస్యల పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, కంచరకుంట్ల కాలనీ లో మొక్కలు నాటారు , కంచరకుంట్ల సత్తి రెడ్డి మాట్లాడుతూ కాలనీ అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ కి కావలిసిన 400 గజాల సొంత స్థలాన్ని విరాళం గా ఇస్తానని చెప్పారు. కార్యక్రమం లో కాసర్ల శ్రీనివాస్ రెడ్డి , బత్తుల విప్లవ్ , చింతల ఉమా మహేశ్వరి , ఞాఖ జానీబాబు, తాడురి పరమేష్ లు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి

# శ్రీ సోమనాథ క్షేత్రంలో... శ్రీమహా మృత్యుంజయ యాగం





**చౌటుప్పల్: సెప్టెంబర్ 9 వార్తా వేదిక సూర్య.** :సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో బుధవారం శ్రీ మహా మృత్యుంజయ యాగం ఘనంగా నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ యాగంలో శ్రీ సోమనాథ మహర్షి శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకృతి నుంచి సేకరించిన సమిధలను ఉపయోగించి నిర్వహించిన ఈ యజ్ఞం అనంతరం శ్రీ సోమనాథ మహర్షి క్షేత్రంలో శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. మహర్షికి హారతి సమర్పించారు. సోమనాథుని మహత్యాన్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా సోమనాథ క్షేత్రం చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ మాట్లాడుతూ, మహర్షుల వారి ఆదేశానుసారం ప్రతినెలా మాస శివరాత్రి రోజున లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భక్తితో మనస్ఫూర్తిగా అంకిత భావంతో ఈ యజ్ఞంలో పాల్గొనే భక్తుల మనోభీష్టం నెరవేరుతుందని చెప్పారు.

సోమనాథ క్షేత్రం చౌటుప్పల్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్ర చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్ గుప్తా, ఉప కార్యదర్శి చిరువెల్ల రవీందర్, కోశాధికారి ఊరా కృష్ణమూర్తి, మహర్షుల వారి శిష్యులు భక్తులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

**భువనగిరి, సెప్టెంబర్ 9., వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం కాళోజి నారాయణరావు అహర్నిశలు కృషి చేశారని, ఆయన సేవలు తెలంగాణ సమాజానికి చిరస్మరణీయమని అన్నారు. కాళోజి జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వేములకొండ సబ్ సెంటర్లో పోషకాహార వారోత్సవాలు

**వలిగొండ: సెప్టెంబర్ 09( వార్తా వేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక సబ్ సెంటర్లో అంగన్వాడి టీచర్స్ అంబటి సువర్ణ,భోద్ర బోయిన శారద ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అర్చన హాజరై మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషణ కలిగినటువంటి ఆహార పదార్థాలు, ఆకు కూరలు, పాలు, గుడ్లు, బెల్లం పల్లీలు, నువ్వులు, మునగ ఆకు మొదలగు ఆహార పదార్థాలు రోజువారి తినే ఆహారంలో తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ సుదర్శన్ ఏఎన్ఎం జె వినోద, గర్భిణీలు, బాలింతలు, ఆశ కార్యకర్తలు బోడ కవిత, గుంటోజు రామలీల, నీలం నీరజ, గడ్డం సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్‌లో నిర్వహించే జాతీయ సదస్సుకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మోత్కూరు, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య):** మాదిగ హక్కుల సమస్యలపై చర్చించేందుకు వరంగల్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే జాతీయ సదస్సుకు మోత్కూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గనపాక పవన్ మాదిగ, గౌర అధ్యక్షులు జిట్ట శ్రీను మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు చెడిపల్లి హుస్సేన్ మాదిగ, నాయకులు గజ్జెల్లి వినోద్ మాదిగ వడ్డేపల్లి జగన్, మేడి వినయ్ , సుంకిశాల అనిల్, మేడి మహేష్, పరశురాములు తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.



# బొమ్మాయిపల్లి కౌన్సిలర్ కు ఘన సన్మానం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 9 వార్తా వేదిక సూర్య :** బొమ్మాయిపల్లి వార్డ్ కౌన్సిలర్ శ్రీవాణిని సిద్ధ కాలనీ కమిటీ అధ్యక్షులు ఏలుగల రాజయ్య ఆధ్వర్యంలో సభ్యులు గురువారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమ్మ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజ్, విద్యుత్, నీటి సరఫరా తదితర ప్రధాన సమస్యలను కాలనీవాసులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై అనేకసార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోక నిర్లక్ష్యం వహించారని వాపోయారు. కౌన్సిలర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కాలనీ సమస్యలను పరిష్కరించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన అండర్పాస్ రోడ్డు, సర్వీస్ రోడ్డు, డ్రైనేజీ లను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పరిష్కారమయ్యే కాలనీ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినాయక చవితి సందర్భంగా కాలనీలో జరిగే ప్రతి కార్యక్రమానికి తమతో సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు జక్క వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బో రెడ్డి సంతోష్ రెడ్డి, ట్రెజరర్ ఎం రఘుపతి, సహాయ కార్యదర్శి ఉపేందర్, కమిటీ సభ్యులు సత్యలక్ష్మి, గిరి ,ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, అనంతప్ప, ప్రభాకర్, బాలరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# యుపిఎస్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**మోత్కూరు, సెప్టెంబర్ 09 (వార్త వేదిక సూర్య ):** ఉచిత దంత వైద్య శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటగిరి కోరారు. బుధవారం మండలంలోని పాలడుగు పీఎం శ్రీ ఎంపీ యుపిఎస్ లో కామినేని హాస్పిటల్ నార్కట్ పల్లి వారి సహకారంతో విద్యార్థినీ,విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, దంతాల ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు దంతాలను శుభ్రంగా ఉంచుకోవడం,సరైన పద్ధతిలో బ్రష్ చేయడం, దంత సమస్యలు తలెత్తినప్పుడు వైద్యులను సంప్రదించడం వంటి విషయాలను వైద్య సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాన్ని తమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కామినేని హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



# స్నేహితురాలికి అండగా నిలిచిన బాల్య స్నేహితులు

**మోత్కూరు, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు విశ్వభారతి ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థినీ పట్టూరి సువర్ణ తన భర్త భద్రయ్య గుండెకు సంబంధించిన సమస్యతో హైద్రాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సువర్ణ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆమె బాల్య స్నేహితులు తమ వంతుగా 26500/- రూపాయలను సేకరించారు. బుధవారం మోత్కూరులో ఆమె నివాసంలో స్నేహితులు, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు పురుగుల రాములు చేతుల మీదుగా సువర్ణకు ఆ డబ్బులను అందజేశారు.. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ స్నేహితులు కష్ట కాలంలో ఉన్నపుడు ఇలా స్నేహితులంతా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లో ఏ పూర్వ విద్యార్థికి ఇబ్బందులు ఉన్న స్నేహితులంతా కలిసికట్టుగా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని సూచించారు తన ఆర్థిక ఇబ్బందులను గుర్తించి బాల స్నేహితులు ఆర్థిక సహాయం స్నేహితులందరికీ సువర్ణ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, బాల్య స్నేహితులు నోముల రమేష్ నేత,కట్ట ఇందిరా జ్యోతి,సంద చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి ఎండీ ఇమ్రాన్ ఏకగ్రీవ ఎన్నిక

**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 9,వార్త వేదిక సూర్య :** ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఎండీ ఇమ్రాన్ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్‌లో సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో జరిగిన మహాసభల్లో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముగ్గురు నాయకులకు రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కాయి. రాష్ట్ర కార్యదర్శిగా ఎండీ ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సామల శోభన్ బాబు, గనబోయిన వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భువనగిరి పట్టణానికి చెందిన ఎండీ ఇమ్రాన్ 2008 నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో పూర్తిస్థాయి కార్యకర్తగా కొనసాగుతున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజా, కార్మిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల కోసం పనిచేస్తున్నట్లు ఇమ్రాన్ తెలిపారు. ఏఐటీయూసీని బలోపేతం చేయడంతో పాటు కార్మిక ఉద్యమాన్ని విస్తరించేందుకు చేస్తున్న కృషికి గుర్తింపుగానే రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి బాధ్యతలు అప్పగించారని ఆయన పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముగ్గురు నాయకులకు రాష్ట్రస్థాయిలో బాధ్యతలు దక్కడం పట్ల జిల్లా ఏఐటీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు అభినందనలు తెలిపారు.



# "ఓపెన్ స్కూల్లో చేరాలి"

- డిఆర్డిఓ శ్రీ టి నాగిరెడ్డి



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 9 వార్త వేదిక సూర్య :** అనివార్య కారణాల చేత మధ్యలో చదువు మానేసిన యువతీ యువకులు ఓపెన్ స్కూల్లో చేరాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ టి.నాగిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు ఇతర యువతీ యువకులను ఓపెన్ స్కూల్లో చేర్పించడానికి బుధవారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీమతి అరుంధతి గారితో సమీక్ష సమావేశం జరిపి ఆయన ప్రసంగించారు. ఓపెన్ స్కూల్లో చేరడానికి సెప్టెంబర్ 15వ తేదీ చివరి గడువుగా ఉన్నదని ఆ లోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రం నుండి ఇచ్చిన టార్గెట్ ను త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. తర్వాత ఓపెన్ స్కూల్ పోస్టర్ను,కరపత్రాన్ని, మాడ్యూల్ ని ఆయన విడుదల చేశారు. అంతకు ముందు రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బొల్లారం బిక్షపతి గారిని,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీ బి సురేష్ రెడ్డి గారిని కలిసి ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు చేయించాలని కోరారు. రాష్ట్ర కోఆర్డినేటర్ వెంట జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి,కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 113 || గురువారం || సెప్టెంబర్, 10, 2026



# యాదాద్రి భువనగిరి

# గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలి

**- కలెక్టర్ అనురాగ జయంతి**



( యాదాద్రి భువనగిరి బ్యూరో ), సెప్టెంబర్ 9 వార్త వేదిక సూర్య: వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంక్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ, లతో కలిసి సమీక్షించారు. ముందుగా శాంతి సమావేశం కమిటీ సభ్యులు తమ సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లను మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసిఅందు బాటులో ఉంచాలన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సాయంత్రం వేళ జరుగుతున్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటినుంచే అవసర మైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చెరువు దగ్గర విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉండేలాచూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలుకొని నిమర్జనం పూర్తయ్యే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే వాటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకు నేందుకు సహాయ సహకారాలు అందివ్వాలని తెలిపారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ యాదవ్ మాట్లాడుతూ... గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు విగ్రహాన్ని పెట్టుకునే ప్రతి ఒక్కరు ఆన్లైన్లో కమిటీ సభ్యులు, గణేష్ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు బట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయడం జరుగుతుందన్నారు. రాత్రి సమయంలో మండపాల వద్ద ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలు రోడ్లను బ్లాక్ చేసి పెట్టడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి కాబట్టి రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు, గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. మట్టి గణపతుల వినియోగంతో నీటి కాలుష్యం తగ్గడంతో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవో లు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ,తహసిల్దారులు పాల్గొన్నారు.



## ఘనంగా జవజ్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ



హైదరాబాద్ , సెప్టెంబర్ 9 వార్త వేదిక సూర్య:: జవజ్ సంస్థ తన నూతన ఉత్పత్తులను ఘనంగా ఆవిష్కరించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జవజ్, మ్యాక్స్‌వోల్ట్, టూపల్ప్ బ్రాండ్లకు సంబంధించిన నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులు, వ్యాపార భాగస్వాములు, పంపిణీదారులు, డీలర్లు, రిటైలర్లు, మీడియా ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవజ్ సంస్థ అధినేత సాయి కిశోర్ జవ్వాజి మాట్లాడుతూ.. "ఈ రోజు మా సంస్థ ప్రయాణంలో ఎంతో ప్రత్యేకమైన రోజు. కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావడం మాత్రమే కాకుండా, వినియోగదారుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం. నాణ్యత, విశ్వసనీయత మరియు వినియోగదారుల సంతృప్తికి ఎల్లప్పుడూ అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతాము." అన్నారు. ఈ కార్యక్రమానికి సినీ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిథిగా హాజరై, బ్రాండ్‌కు తన సహకారాన్ని అందించారు.

## అంగన్వాడి కేంద్రం లో జాతీయ పోషణ వారోత్సవాలు



చౌటుప్పల్, సెప్టెంబరు 9 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామం లోని అంగన్వాడి సెంటర్ లో బుధవారం జాతీయ పోషణ మాసం బి పోషక ఆహార వారోత్సవాలు కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు నల్ల జయప్రద, చప్పిడి కల్పన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లందాస్ మహేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం( ఐ సి డి ఎస్ ), రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యం, పోషణ విద్యాభివృద్ధి గురించి ప్రవేశపెట్టిన పథకం అని ఈ పథకం ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తుల అనూష, దొడ్ల అండాలు, ఆశా వర్కర్ బొల్లు అండాలు , మహిళా సంఘ బంధం అధ్యక్షురాలు పెండెం లక్ష్మి, కోశాధికారి భీమగోని శోభ, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నారై సెల్ జిల్లా కన్వీనర్ గా చంద్రశేఖర్ నియామకం



మోత్కూరు, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య): బిజెపి ఎన్నారై సెల్ జిల్లా కన్వీనర్ గా మోత్కూరు పట్టణానికి చెందిన బయ్యని చంద్రశేఖర్ ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘాలను బలోపతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ సైదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నారై జిల్లా కన్వీనర్ గా చంద్రశేఖర్ ఎన్నిక పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి



వలిగొండ: సెప్టెంబర్ 9 ( వార్తా వేదిక సూర్య ): గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేలువర్తి గ్రామానికి చెందిన మారబోయిన వినయ్ (25) విద్యార్థి. బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో ప్యాషన్ ప్రో బైక్ పై అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి బాటసింగారం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇనామ్‌గూడ బ్రిడ్జి, ఎన్‌ఎచ్-65పై కొత్తగూడ వైపు వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వాహనం వినయ్‌ను ఢీకొట్టి అక్కడి నుంచి పరారైంది. ప్రమాదంలో వినయ్ తలకు తీవ్ర రక్తస్రావ గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం, డ్రైవర్ కోసం దర్యాప్తు చేపట్టారు.




## నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఫ్లోర్ ను నిర్మిస్తున్న అక్షర పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



మోత్కూరు, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాల భవనంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఫ్లోర్ ను ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నారని డిఫెన్స్ కన్స్యూమర్ రైట్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గుమిడేల్లి పరశురాములు అన్నారు. బుధవారం ఈ పాఠశాలలో అక్రమంగా నిర్మిస్తున్న ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ నిర్మించడం తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 హెచ్ఎండిఏ బిల్డింగ్ రూల్స్ కు విరుద్ధమన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భద్రత దృష్ట్యా ఆ పాఠశాల బిల్డింగ్ ప్లాన్ పరిశీలించి, తక్షణమే సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సంఘం నాయకులు ఆలకుంట్ల రాజు,కూరెళ్ళ సైదులు ఉన్నారు.

## ఎయిమ్స్ బీబీనగర్‌లో ఘనంగా ఆత్మహత్యల నివారణ వారోత్సవాలు



భువనగిరి//బీబీనగర్: సెప్టెంబర్ 9,వార్త వేదిక సూర్య ఆత్మహత్యల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, మానసిక ఆరోగ్యంపై బహిరంగ చర్చలను ప్రోత్సహించడం, మానసిక సహాయం పొందడంపై ఉన్న అపోహలను తొలగించడం లక్ష్యంగా ఎయిమ్స్ బీబీనగర్‌లో ఆత్మహత్యల నివారణ వారోత్సవాలను నిర్వహించారు. "కథనాన్ని మార్చండి అనే ఇతివృత్తంతో ఎయిమ్స్ సైకియాట్రీ విభాగం, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. వారోత్సవాల్లో భాగంగా కొల్లాజ్ మేకింగ్ పోటీ, గేట్‌కీపర్ శిక్షణ, వాల్ ఆఫ్ హోప్, నాటిక (స్కిట్), విద్యా సమావేశాలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకత ద్వారా మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల నివారణ, స్థితిస్థాపకత, ఆశ, సహాయం కోరడం వంటి అంశాలపై సందేశాలను కొల్లాజ్‌ల రూపంలో ప్రదర్శించారు. గేట్‌కీపర్ శిక్షణలో వీడీదూ, నర్సింగ్ విద్యార్థులకు మానసిక వేదనను ఎదుర్కొంటున్న వ్యక్తులను గుర్తించడం, చురుకుగా వినడం, సానుభూతితో స్పందించడం, తీర్పు లేని విధంగా మాట్లాడటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అవసరమైన సందర్భాల్లో బాధితులను తగిన వృత్తిపరమైన మానసిక ఆరోగ్య సేవలకు సకాలంలో రిఫర్ చేయాల్సిన ప్రాధాన్యతను వివరించారు.

"వాల్ ఆఫ్ హోప్" కార్యక్రమంలో విద్యార్థులు, సందర్శకులు రంగురంగుల స్టిక్కీ నోట్స్‌పై ఆశ, ప్రోత్సాహం, మద్దతుకు సంబంధించిన సానుకూల సందేశాలను రాసి ప్రదర్శించారు. కష్ట సమయాల్లో పరస్పరం అండగా నిలవడం, మానసిక ఆరోగ్యంపై మాట్లాడటం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పారు. అలాగే నాటిక ద్వారా మానసిక వేదన, హెచ్చరిక సంకేతాలను గుర్తించడం, కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల సహాయక పాత్ర, సకాలంలో వృత్తిపరమైన సహాయం పొందడం వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు.

విజయవంతంగా ముగిసిన వారోత్సవాలు

వారోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వాలెడిక్టరీ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డితో పాటు అధ్యాపకులు, వైద్యులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారుఈ సందర్భంగా వారంపాటు నిర్వహించిన కార్యక్రమాలు మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో, అపోహలను తగ్గించడంలో, అవసరమైన సమయంలో సహాయం కోరేలా ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు, ఇతర పాల్గొనేవారిని అభినందించారు.




## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

**- సీఐ వెంకటేశ్వర్లు**




మోత్కూరు, సెప్టెంబర్ 09 ( వార్త వేదిక సూర్య): ఈ నెల 14 న నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలలో ఏర్పాటు చేసే మండపాలకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని మోత్కూరు సీఐ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే చోట ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయవద్దన్నారు. విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ఇసుక నీరు సిద్ధంగా ఉంచాలని సూచించారు. డీజే సౌండ్ బాక్సులకు అనుమతి లేదని , మండపాల వద్ద నిరంతరం ఆ కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి వినాయక మండపంలో కనీసం ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. విద్యుత్ వైర్లు లైటింగ్ తదితర ఏర్పాట్లను సురక్షితంగా ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖ సూచనలు పాటించాలన్నారు. మండపాల వద్ద నిమజ్జనం పురస్కరించుకొని మద్యం మత్తు పదార్థాలు వినియోగించుకోరాదన్నారు. భక్తి క్రమశిక్షణ ఐక్యతతో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మోత్కూరు, సెప్టెంబర్ 09 (వార్త వేదిక సూర్య): కష్టపడి పనిచేస్తే ఉపాధ్యాయులకు ఎక్కడైనా గౌరవ మర్యాదలు లభిస్తాయని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మ రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్వాతంత్ర సమరయోధులు రిటైర్డ్ టీచర్ దివంగత సూరోజు తిరుపతయ్య జ్ఞాపకార్థాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, అదే దిశగా ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులు వెళ్లకుండా కృషి చేయాలని కోరారు. ఈ పాఠశాలకు ఎలాంటి సహకారం కావాలన్నా తాను సంపూర్ణంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ, తిరుపతయ్య ఎంఈఓ తంగళ్ళపల్లి సత్యనారాయణ, కుమారుడు సూరోజు భాస్కరాచారి, కోడలు యాదలక్ష్మి,ఎస్ఎంసి చైర్మన్ విద్యార్థినీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**